# యేసు లక్ష్యపెట్టునా?

## చదువుటకు నియమింపబడినవి #10

V. రెండవ పస్కానుండి మూడవ దాని వరకు (కొనసాగింది).
   G. శతాధిపతి సేవకుడు స్వస్థుడయ్యాడు (మత్తయి 8:1, 5–13; లూకా 7:1–10).
   H. విధవరాలి కుమారుడు బ్రతికాడు (లూకా 7:11–17).
   I. బాప్తిస్మ మిచ్చు యోహానుకు జవాబు దొరికింది (మత్తయి 11:2–30; లూకా 7:18–35).
   J. యేసు పాదములకు అత్తరు పూసారు (లూకా 7:36–50).

## పరిచయం

కొండమీద ప్రసంగం తరువాత, "ఆయన కొండమీద నుండి దిగి వచ్చినప్పుడు బహు జన సమూహములు ఆయనను వెంబడించెను" (మత్తయి 8:1). అప్పటినుండి క్రీస్తు ఎక్కడికి వెళ్లినను జన సమూహములు ఆయన వెంట వెళ్లుతునే ఉన్నారు (లూకా 7:9, 11 చూడు).[1] అయినప్పటికి, కేవలం వారు ఆయన చుట్టు కూడిన జనుల గుంపుగా ఆయన వారిని చూడలేదు. అవసరతలో ఉన్న వ్యక్తులుగా ఆయన వారిని చూచాడు. లూకా 7:13లోని ప్రయోగం: "ప్రభువు ఆమెను చూచి ఆమెయందు కనికరపడి..." అనేది క్రీస్తు యొక్క స్వభావాన్ని బయలుపరచుతుంది.

ఈ పాఠంలో, మనమింకా గొప్ప గలిలయ పరిచర్యను కొనసాగించి చదువుతున్నాం. నేను ఈ పాఠాన్ని "యేసు లక్ష్యపెట్టునా?"[2] అని పిలుస్తున్నాను. తన చుట్టునున్న వారి పట్ల ప్రభువు కనుపరచు కనికరమునకు స్పష్టమైన నాలుగు ఉదాహరణలు మన లేఖన భాగంలో ఉన్నాయి. ఈ నాలుగు సంభవాలు లూకా రచనలోనే ఉన్నాయి. అందువలన, ఈ పాఠానికి మూల వాక్యంగా లూకా రచనను నేను వినియోగిస్తున్నాను. వీటిలో రెండు మత్తయిలో కూడా ఉన్నాయి. వాటిని నేను సహాయక సంభవాలుగా ఉపయోగిస్తాను.

## రోగము మన యిండ్లలోనికి దాడిచేసినప్పుడు క్రీస్తు లక్ష్యపెట్టును (మత్తయి 8:5-13; లూకా 7:1-10)

కొండమీద తన ప్రసంగాన్ని ముగించిన పిమ్మట, క్రీస్తు ప్రభువు కపెర్నహూముకు తిరిగి వచ్చారు (లూకా 7:1). ఆయన అక్కడ ఉన్నప్పుడు ఒక శతాధిపతి, తన సేవకుడు స్వస్థత పొందునట్టు తన పక్షంగా విన్నవించుకొనడానికి యూదులను పంపాడు (లూకా

7:2-5).[3] ప్రభువు తన తోటి నగరవాసి కుమారుని బాగు చేసినట్టు అతడు విన్నాడు కాబోలు (యోహాను 4:46-54).[4]

శతాధిపతి అంటే, వందమంది రోమా సైనికులపై అధికారి.[5] యూదుల సమాజంతో ఈ శతాధిపతి మంచి సంబంధాలు కలిగి ఉన్నట్టు కన్పిస్తాడు. వారి సమాజమందిరం కట్టుకొనడానికి అతడు డబ్బుయిచ్చినట్టున్నాడు.[6] అతడు దేవునికి భయపడువాడై ఉండ వచ్చు. అతడు దేవుడైన యెహోవాయందు విశ్వాసముంచినా, యూదా మతంలో కలిసినట్టు లేదు (అపొ. 13:16 చూడు).[7] ఇప్పుడు అతని అక్కర తన బానిసల్లో ఒకనికి సంబంధించినది.

తన యింట "పక్షవాతంతో ఆ బానిస పడియున్నాడు" – గొప్ప బాధలో ఉన్నాడు (మత్తయి 8:6; లూకా 7:2). శతాధిపతికి అతడు "ప్రియుడైయున్నట్టు" లూకా సూచించాడు. అతడు బహుగా గౌరవింపబడినట్టు చెప్పబడింది. నీకు బహు ప్రియముగా ఉన్న ఒకరు – స్నేహితుడో, బంధువో లేక నీ సొంత యింట ఒకరో బహుగా జబ్బుపడినవారు ఎప్పుడైనా తటస్థించారా? అప్పుడు నీవు ఆ శతాధిపతి అక్కర ఎలాటిదో గ్రహించగలవు. ఆలాటి సమయాల్లో, ప్రభువు ఎందుకు లక్ష్యపెడతారో మనం ఆశ్చర్యపడవచ్చు. అయినా ఆయన లక్ష్యపెడతారని ఈ కథ మనకు జ్ఞాపకం చేస్తుంది.

క్రీస్తు ఆ శతాధిపతి యింటికి వెళ్లబోతున్నాడు. అయితే ప్రభువు తన యింట ప్రవేశించునంత స్తోమత తనకు లేదని కబురు పంపాడు. క్రీస్తువారి ఆత్మసంబంధమైన అధికారాన్ని అతడు గుర్తించాడు (లూకా 7:6-8). "యేసు ఈ మాట విని ఆశ్చర్యపడి, వెంటవచ్చుచున్న వారిని చూచి – ఇశ్రాయేలులో నెవనికైనను నేనింత విశ్వాసమున్నట్టు చూడలేదని నిశ్చయముగా మితో చెప్పుచున్నాను" (మత్తయి 8:10).[8] "... ఆ గడియలోనే అతని దాసుడు స్వస్థతనొందెను" (మత్తయి 8:13బి).

ప్రభువైన యేసు యింకను భూమిమీద నడవడంలేదు. అద్భుతాలు చేసే ఆయన సమయం గతించి పోయింది. కాని రోగము మన యిండ్లమీద దాడి చేసినప్పుడు, ఆయన యింకను లక్ష్యపెట్టుతున్నాడు. అనుదినము గడపడానికి ఆయన కృపనిస్తున్నాడు (హెబ్రీ. 13:5బి, 6).

> మన హృదయం బాధపడినప్పుడు యేసు లక్ష్యపెట్టునా? ఆనందించి పాడునంత గాఢంగా; భారము అణచుతుండగా, చింతలు బాధించుతుండగా, మార్గం ఆయాస కరంగాను దీర్ఘంగా ఉండదా?
>
> అవును ఆయన లక్ష్యపెట్టును; ఆయన లక్ష్యపెట్టునని నేనెరుగుదును, నా దుఃఖముతో ఆయన హృదయం తాకబడుతుంది;
> దినాలు అలసట చెందించునప్పుడు, దీర్ఘరాత్రులు ఉత్సాహంలేకున్నప్పుడు, నా రక్షకుడు లక్ష్యపెట్టునని నేనెరుగుదును.[9]

## మరణం మన హృదయాలను పగులగొట్టినప్పుడు ఆయన లక్ష్యపెట్టును (లూకా 7:11-17)

"వెంటనే ఆయన[10] నాయీనను ఒక ఊరికి వెళ్లుచుండగా" (లూకా 7:11). అది

కపెర్నహూముకు నైఋతి దిశగా 20 మైళ్లు దూరంలో ఉంటుంది.[11] ఆయన శిష్యులు, బహు జనసమూహమును ఆయనతో "ఆ ఊరి గవిని యొద్దకు వచ్చినప్పుడు, చనిపోయిన యొకడు వెలుపలికి మోసికొనిపోబడుచుండెను; అతని తల్లికి అతడొక్కడే కుమారుడు, ఆమె విధవరాలు" (12 వ.).

ఆ దినాల్లో, విధవరాలు అనాథగా భావించబడేది. ఆమె భర్త చనిపోయినప్పుడు, తాను ఆధారపడుటకు ఆమెకు ఒక కుమారుడున్నాడు. రెండవ విపత్తు ఆ యింటిని తాకింది. తనకు ఉన్న ఒక్కానొక్క కుమారుడు కూడా చనిపోయాడు. భవిష్యత్తుకు ఆమెకు ఏ నిరీక్షణా ఉన్నట్టు లేదు. ఆ స్త్రీ ఎలా వాపోయి ఉంటుందో నీవు గ్రహించగలవను కుంటాను. నీ ప్రాణంకంటెను ఆప్తుడుగా ఎవడైనా ఉంటే – ఆ వ్యక్తి కూడా చనిపోయాడు. నీ హృదయం కోసినట్టుగా నీవు భావిస్తావు.

మరణం మన హృదయాన్ని భగ్నం చేస్తే, క్రీస్తు ప్రభువు లక్ష్యపెడతాడా? నాయీను విధవరాలిని ప్రభువు చూచినప్పుడు, 13వ వచనం యిలా అంది: "ప్రభువు ఆమెయందు కనికరపడి" దుఃఖము మన కండ్లను నీళ్లతో నింపినప్పుడు, ఆయన మనయందును కనికరపడతారు (యాకోబు 5:11బి).

"ఏడువవద్దని ఆమెతో చెప్పి, దగ్గరకు వచ్చి" (13బి వ.) ఆయన పాడెను[12] ముట్టారు. తరువాత "ఆయన – చిన్నవాడా, లెమ్మని నీతో చెప్పుచున్నాననగా" (14 వ.), "ఆ చనిపోయినవాడు లేచి కూర్చుండి మాటలాడసాగెను" [అతని మనస్సు కూడా పునరుద్ధ రించబడినట్టు రుజువు చేయబడింది] (15 వ.).

ప్రభువు యొక్క పరిచర్యలో చనిపోయిన వానిని లేపడం యిదే తొలిసారి.[13] అయితే ఆయన ఏమి జరిగిస్తున్నారో, యిది దాని పొడిగింపు మాత్రమే. రోగులను స్వస్థపరచ డంగాని, మృతులను లేపడంగాని భౌతిక దేహాన్ని పాడుచేసే శక్తులనుండి త్రిప్పడమే. శరీరరోగాలను స్వస్థపరచగలనని చెప్పుకునేవాడు మృతులను సహితం లేపగలవాడై యుండాలి.[14]

ఆ చిన్నవాడు లేచికూర్చుండినప్పుడు, అక్కడ ఉన్నవారందరు ఆశ్చర్యపడ్డారు. "అందరు భయాక్రాంతులై– మనలో గొప్ప ప్రవక్త బయలుదేరియున్నాడనియు, దేవుడు తన ప్రజలకు దర్శనమనుగ్రహించి యున్నాడనియు దేవుని మహిమపరచిరి" (16వ.).

ఈ కథలో నాకు యిష్టమైన భాగము 15వ వచనం చివరిలో ఉంది: "ఆయన అతనిని అతని తల్లికి అప్పగించెను." ఆ పసివాని చేయి అతని తల్లి చేతిలో పెట్టినప్పుడు ప్రభువు వదనమందున్న ఆ మృదుత్వాన్ని నీవు చిత్రించుకోగలవా? అంతలో ఏమి సంభవించిందా గ్రహించడానికి ప్రయత్నిస్తున్న ఆ తల్లి ముఖంపై రాలుతున్న కన్నీటి బిందువులను నీవు చూడగలవా?

నేడు మనం ఏ మాత్రము అద్భుతాల కాలంలో జీవించడం లేదు. అయినా మరణం మనలను చీల్చివేసినప్పుడు, క్రీస్తు ప్రభువు మనలను లక్ష్యపెట్టడని దాని అర్థం కాదు. ఆ దినం కొరకు మనకు బలాన్ని ప్రసాదిస్తాడు (యిర్మీయా 16:19ఎ) – మరియు మృతులను ఆయన లేపు ఆ మహా దినం కొరకు మనం నిరీక్షిస్తాం; మనలను ప్రేమించువారితో తిరిగి మనం కలిసికొంటాం (1 థెస్స. 4:13–18).

"ఇంక సెలవు" అని నేను చెప్పినప్పుడు యేసు లక్ష్యపెట్టునా
భూమిమీద నాకు అతి ప్రియమైనవారికి,
నా దుఃఖ హృదయం దాదాపు పగిలేవరకు అది బాధకలిగిస్తుంది
అది ఆయనకు కావాలా? ఆయన చూస్తాడా?

ఓ ఔను, ఆయన లక్ష్యపెట్టును, ఆయన లక్ష్యపెట్టునని నేనెరుగుదును
నా దుఃఖముతో ఆయన హృదయం తాకబడుతుంది;
దినాలు అలసట చెందుతున్నప్పుడు, దీర్ఘరాత్రులు ఉత్సాహం లేకున్నప్పుడు
నా రక్షకుడు లక్ష్యపెట్టునని నేనెరుగుదును.

## సందేహం నా మనస్సును వేధించినప్పుడు క్రీస్తు లక్ష్యపెట్టును (మత్తయి 11:2-30; లూకా 7:18-35)

ప్రభువైన యేసు చనిపోయిన వానిని బ్రతికించిన సమాచారం దేశమంతట వ్యాపించింది, దక్షణ రాష్ట్రమైన యూదయకు సయితం ప్రాకింది (లూకా 7:17[15]). అప్పటికి హేరోదు యోహానును చెరసాలలో వేయించాడు. మృత సముద్రానికి తూర్పు తీరాన ఉన్న[16] పెరియాలోని ముఖియారస్ వద్ద హేరోదు రాజనగరులో బాప్తిస్మమిచ్చు యోహాను బంధించబడియున్నట్టు జొసీఫస్ భోగట్టా.

క్రీస్తు కార్యాలను గూర్చి యోహాను శిష్యులు అతనికి తెలిపినప్పుడు, "యోహాను తన శిష్యులలో ఇద్దరిని పిలిచి – రాబోవువాడవు నీవేనా? మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా? అని అడుగుటకు వారిని ప్రభువునొద్దకు[17] పంపెను." (లూకా 7:19బి). "నా వెనుక వచ్చువాడు" అని యోహాను పలికిన పదమే యిక్కడ ఉపయోగించాడు (మత్తయి 3:11).

యేసే మెస్సీయాయని ప్రకటించడానికి యోహాను వెనుకంజవేయలేదు (రాబోవు వాడు) (యోహాను 1:29-36; 3:23-30). బాప్తిస్మమిచ్చు యోహాను తాత్కలికమైన తప్పు చేశాడన్న సంగతిని కొందరు వ్యాఖ్యాన కర్తలు అంగీకరించలేదు. ఏదియేలాగున్నా, లోపములేనివారైనట్టు తన కథానాయకులను బైబిలు ప్రకటించలేదు. లేఖన భాగాన్ని బహు సహజమైన భావంతో మనం తీసికొన్నట్టయితే, నల్ల కోటక్రింద చీకటిగదిలో యోహాను తన విశ్వాసంతో పెనుగులాడుతున్నట్టున్నాడు.

ఇది ఎలా జరిగి ఉంటుందో గ్రహించడానికి నాకు సమస్యలేదు. మొదటిగా, అరణ్యంలో చురుకుగా ఉండే ఈ వ్యక్తి, ఏ పని చేయలేని స్థితిలోకి నెట్టబడ్డాడు. నెలల తరబడి అతడు చెరసాలలో ఉంచబడ్డాడు. అది అతని మనస్సును తింటూ ఉండియుండాలి. తినివేస్తున్న ఆలోచనలను దూరం చేయడం బహు కష్టతరంగా ఉండి ఉండవచ్చు.

పైగా, యోహాను కనిపెట్టిన ఎజెండాను క్రీస్తు ప్రభువు నెరవేర్చలేదనుకొని ఉండవచ్చు. మెస్సీయా బహు చురుకుగా తన గొడ్డలిని ఉపయోగించేవాడైనట్టును, తన కళ్లమును బాగుగా శుద్ధిచేసి తూర్పారపోయువాడైనట్టును బాప్తిస్మమిచ్చు యోహాను చిత్రించాడు (మత్తయి 3:10, 12).[18] యూదుల్లో ప్రతివానికి ఏ భావన ఉందో, రాజ్యాన్ని గూర్చి యోహానుకు కూడా అదే భౌతికమైన భావన ఉండియుండ వచ్చు (తొలిగా అపొస్తలులకు

కూడా అదే భావన; అపో. 1:6). ప్రభువు ఒక సైన్యాన్ని సమకూర్చుకొని, రోమును ఓడించి, భక్తిహీనులైన యూదా మతనాయకులను పట్టణం నుండి తోలివేస్తాడని అతడు కనిపెట్టాడేమో.[19] తనను విడిపించి, హేరోదును శిక్షించాలని అతడు కోరుకున్నాడేమో. దీనియంతటికి బదులు, కేవలం క్రీస్తు దేశంలో సంచరిస్తూ బోధించుతూ ప్రజలకు సహాయం చేస్తూ తిరుగుతున్నారు.

హేరోదును హేరోదియయు యోహాను చావును తెప్పిస్తారేమోయని యోహాను ఎరిగి ఉండవచ్చు. అందునుబట్టి అతడు మరొకసారి అభయాన్ని ఎదురుచూచి యుండవచ్చు. "దేవుడు నా కిచ్చిన పనిని నేను ముగించానా, లేక నా ప్రయాసలన్నీ వ్యర్థమయ్యాయా?" అని తాను తెలిసికొనగోరడంలో చింతలేదు. అందును బట్టి, "రాబోవు వాడవునీవేనా? మేము మరియొకని కొరకు కనిపెట్టవలెనా?" అని అడగడానికి యోహాను తన శిష్యులలో యిద్దరిని పంపాడు (లూకా 7:19).

మనలో ఎక్కువమంది, ఏదో ఒక సమయంలో, మన విశ్వాసాన్ని గూర్చిన ప్రశ్నలను ఎదుర్కొని యుంటాం. మనలో కొందరు సందేహమనే చీకటి యాతనలో పడియుంటాం. దేవుని విషయంలో మనం ద్వారం మూయనంతకాలం, మన విషయములో కూడ ఆయన తలుపుమూయడని గ్రహించాలి.[20] వాక్యాన్ని పరిశోధించే యథార్థ హృదయాలు కలిగి మనం ఎంతకాలం కొనసాగుతామో, స్వకీయులతో ఎంత (దయగా) ఓర్పుగా ఉంటాడో ప్రభువు మన యెడల అలాగే ఉంటాడు (లూకా 8:15; 1 పేతురు 2:2; 1 తిమోతి 1:16). సందేహం మన మనస్సులను వేధించినప్పుడు, ప్రభువు లక్ష్యపెడతాడు.

చురుకుగా స్వస్థపరచే కార్యక్రమంలో యోహాను శిష్యులు ప్రభువును కనుగొన్నారు. "ఆలాటి ప్రశ్న అడగడానికి సిగ్గులేదా అనే సంగతిని తమ ఉపదేశకునికి చెప్పుడని ఆయన వారికి ఆజ్ఞాపించలేదు." అప్పుడాయన – "మీరు వెళ్లి, కన్నవాటిని విన్నవాటిని యోహానుకు తెలుపుడి. గ్రుడ్డివారు చూపుపొందుచున్నారు, కుంటివారు నడచుచున్నారు, కుష్ఠరోగులు శుద్ధులగుచున్నారు, చెవిటివారు వినుచున్నారు, చనిపోయినవారు లేపబడుచున్నారు, బీదలకు సువార్త ప్రకటింపబడుచున్నది" ... అని తెలిపారు (లూకా 7:22). ఈ జవాబు యెషయా 35:5; 61:1లోని బాగుగా ఎరుకైన మెస్సీయాకు సంబంధించిన కొటేషన్లను సూచిస్తుంది. మెస్సీయా కొరకు మనుష్యులు ఉద్దేశించిన కార్యక్రమాన్ని తాను జరిగించక పోయినా, దేవుని ఎజెండాను మాత్రం తాను నెరవేర్చుతున్నట్టు ప్రభువు తెలిపారు.

"నా విషయమై అభ్యంతరపడనివాడు ధన్యుడని వారికి ఉత్తరమిచ్చెను" (లూకా 7:23).[21] తన్ను గూర్చి ప్రభువు చెప్పుకొన్న సంగతుల విషయంలో అభ్యంతరపడ్డారు (మత్తయి 13:57), అయితే యోహాను వారిలో ఒకడైయుండడం ప్రభువుకు యిష్టం లేదు. "విశ్వాసాన్ని నిలబెట్టుకో"మని ఆయన స్నానికుని ప్రోత్సహించే విధానమది. "నా యందు తన విశ్వాసాన్ని పోగొట్టుకొనని వాడు ధన్యుడు" అని ఒక చోట ఉంది.[22]

యోహాను ప్రశ్న రెండు చర్చలకు ప్రభువును ప్రోత్సహించింది. మొదటిది యోహాను యొక్క న్యాయ నిరూపణ (లూకా 7:24–30). J.W. మెగ్గార్వే ప్రోత్సాహకరమైన యోచనను వ్రాశాడు: "ఒక్క కార్యం శీలాన్ని రూపించదు, ఒక్క సందేహం దాన్ని మాపు చేయలేదు." [23]

మలాకీ ప్రవచనంలో వర్ణింపబడిన వర్తమానికుడు యోహానేనని క్రీస్తు స్థిరపరచారు (లూకా 7:27; మలాకీ 3:1; మత్తయి 11:10; మార్కు 1:2లను చూడు). "రాబోవు ఏలీయా" అతడేనని ప్రభువు సూచించారు (మత్తయి 11:14; మలాకీ 4:5).[24] "స్త్రీలు కనిన వారిలో యోహాను కంటె గొప్పవాడు పుట్టలేదని" అయన తెలిపారు (లూకా 7:28ఎ). అది ఎంతటి గొప్ప పొగడ్తయైయుందో!

అటు తరువాత ప్రభువు ఆశ్చర్యమైన ఈ మాటలను చేర్చారు: "అయినను దేవుని రాజ్యములో అల్పుడైనవాడు అతని కంటె గొప్పవాడని మీతో చెప్పుచున్నాను" (లూకా 7:28బి). యోహానును గూర్చి ప్రభువు చెప్పిన తరువాత, అతని గూర్చి ఆయన చేసిన ప్రతిపాదన స్నానికుడు చెప్పబడిన ఆ రాజ్యములో ఎన్నడూ లేదని తెలుపుతుంది. "అతి గొప్పవారిలో అల్పుడు, అత్యల్పులలో మహాగొప్పవాడని పురాతన చట్టపరమైన సూత్రం అంటుంది." అంటే, అతి చిన్నదైన రత్నం బహు పెద్దదైన చట్టు (బండ కంటె) ఎంతో విలువైనది అన్నట్టు.[25] యోహాను సంఘరాజ్యము కొరకు మార్గాన్ని సిద్ధపరచాడు. అయితే దానిలో ముఖ్యమైన భాగమైయుండడానికి నీకు నాకు హెచ్చింపబడిన ఆధిక్యత లభించింది!

క్రీస్తు ప్రభువు యోహాను కిచ్చిన పొగడ్తకు ప్రజలు ఆనందించారు. ఎందుకంటె వారు అతనిచేత బాప్తిస్మంపొంది ఉన్నారు (లూకా 7:29). యూదా మతనాయకులు యోహాను బోధకు స్పందించలేదు: "పరిసయ్యులును ధర్మశాస్త్రోపదేశకులును అతని చేత బాప్తిస్మము పొందక, తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరి" (లూకా 7:30).

ఇది క్రీస్తు యొక్క రెండవ చర్చకు – ఆశ్చర్యమును, విచారానికి దారితీసిన అవిశ్వాసం మీదికి మళ్లింది. తృప్తిచెందడానికి మొండిగా నిరాకరించిన పిల్లలవలె ఉన్నారని ప్రభువు పరిసయ్యులను మందలించాడు. యోహాను సన్యాసత్వానికి వారతని విమర్శించారు. ఇప్పుడు క్రీస్తు సమాజంలో కలిసి మెలిసి ఉంటున్నందుకు వారాయనను ఖండించారు (లూకా 7:31–34). తన అద్భుతముల ఉపకారాన్ని అనుభవించిన పట్టణాలను[26] వాటి పౌరులు ఆయనను తిరస్కరించడాన్ని ఆయన గద్దించారు (మత్తయి 11:20–24).

భారభరితమైన క్రీస్తు హృదయం ఆయన తండ్రివైపుకు మరలింది. ఆయన పెదవుల మీదికి ప్రార్థన వచ్చింది. "జ్ఞానులకును వివేకులకును ఈ సంగతిని మరుగుచేసి పసిబాలురలకు బయలుపరచినావని నిన్ను స్తుతించుచున్నానంటూ" ఆయన దేవునికి స్తుతి చెల్లించాడు (యోహాను 9:40; మత్తయి 5:3; 18:3; మత్తయి 11:25). ప్రభువు జన సమూహములవైపు మరలి వారి అవసరతను ఆయన గుర్తించాడు; వారికి గొప్ప ఆహ్వానాన్ని పంపారు:

> ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నా కాడి ఎత్తికొని[27] నా యొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువును నా భారము తేలికగాను ఉన్నవి (మత్తయి 11:28–30).

అనేకులు జీవిత సమస్యలతో సతమతమౌతున్నారు. ఒకవేళ నీవు వారిలో

ఒకడవైయుండవచ్చు. యోహానువలె నీవుకూడా అనుమానం చేత కొట్టబడియుండవచ్చు. అలాగైతే, క్రీస్తు లక్ష్యపెట్టునని ఆనందించు.

నా మార్గము చీకటిగా ఉన్నప్పుడు యేసు లక్ష్యపెట్టునా?
ప్రేమలేని భయము ఆందోళనతో?
గాఢమైన రాత్రి ఛాయలలోనికి పగటికాంతి తగ్గినప్పుడు,
సమీపముగా నుండునంతగా ఆయన లక్ష్యపెట్టునా?

అవును, ఆయన లక్ష్యపెట్టును; ఆయన లక్ష్యపెట్టునని నేనెరుగుదును,
నా దుఃఖంతో ఆయన హృదయం తాకబడుతుంది;
దినాలు అలసటగా ఉన్నప్పుడు, దీర్ఘ రాత్రులు ఉత్సాహం లేకున్నప్పుడు,
నా రక్షకుడు లక్ష్యపెట్టునని నేనెరుగుదును.

## పాపము మన జీవితాలను ముంచివేసినప్పుడు క్రీస్తు లక్ష్యపెట్టును (లూకా 7:36-50)

లూకా 7:36 దాదాపు ఆశ్చర్యంగా వస్తుంది. ప్రభువు పరిసయ్యులను తీవ్రంగా ఖండించిన తరువాత (7:30–35), మనం యిలా చదువుతాం: “పరిసయ్యులలో ఒకడు తనతోకూడ భోజనము చేయవలెనని ఆయననడిగెను” (36ఎ వ.).[28] ఆ పరిసయ్యుని పేరు సీమోను (40 వ.). ఆ ఆహ్వానాన్ని ప్రభువు అంగీకరించిన తరువాత జరిగిన కథ “యేసు పరిచర్య యంతటిలో బహుగా మనస్సును కరిగించెడి సంభవాల్లో ఒకటై యుంది.”[29]

ఈ వర్ణనను[30] మనం క్లుప్తంగా చూడకముందు, క్రీస్తు జీవితంలో చివరిలో జరిగిన అత్తరు అభిషేకం యిదికాదని నేను నొక్కి చెప్పవలసియుంది (మత్తయి 26:6–13; మార్కు 14:3–9; యోహాను 12:3–8). కొన్ని వివరాలు ఒకే విధంగా ఉంటాయి,[31] అయితే స్థలము, కాలము, సందర్భము, పాలుపొందిన వారు, ఫలితాలు వేరుగా ఉంటాయి. (లూకా 7లోని పాపాత్మురాలైన స్త్రీ మగ్దలేనే మరియ అనే ఉద్దేశానికి లేఖనాధారం లేదనికూడా నేను సూచింపవలసియుంది.[32])

ప్రభువును తన యింటికి[33] రమ్మని సీమోను ఎందుకు కోరాడో మనకు నిశ్చయంగా తెలియదు. అతని కారణం ఏమైయున్నా, అతిథి సత్కారం అతడు సరిగా చేసినవాడు కాడు (44–46 వచనాలు). ఆహ్వానించినవాడి అగౌరవానికి భిన్నంగా, భోజన స్థలానికి ఆహ్వానించకపోయినా తన్నుతాను నెట్టుకొనివచ్చిన పాపాత్మురాలి ఆప్యాయతను ఈ కథ తెలుపుతుంది. ఆయన వెనుకతట్టు నిలిచి, “యేడ్చుచు కన్నీళ్లతో ఆయన పాదములను తడిపి, తన తలవెండ్రుకలతో తుడిచి, ఆయన పాదములను ముద్దుపెట్టుకొని, ఆ అత్తరు వాటికి పూసెను” (38 వ.).

సీమోను దిగ్భ్రాంతిచెందాడు, “– ఈయన ప్రవక్తయైన యెడల[34] తన్ను ముట్టుకొనిన యీ స్త్రీ ఎవతెయో ఎటువంటిదో యెరిగియుండును; ఇది పాపాత్మురాలు అని తనలో తాననుకొనెను” (39 వ.). యేసు ఎవరో అనేదాన్ని గూర్చి సీమోను తీర్పు తీర్చుతున్నట్టు తలంచాడు; కాని వాస్తవానికి, తన సొంత ఆత్మసంబంధమైన స్థితినే అతడు తీర్పుతీర్చుకొంటున్నాడు.

సీమోను తలంపులనెరిగిన క్రీస్తు ప్రభువు, క్లుప్తమైన బహు రమ్యమైన యిద్దరు అప్పుచేసినవారి ఉపమానాన్ని తెలిపారు.[35] "ప్రేమ, కన్నీరు, క్షమాపణ" అనే ప్రసంగంలో ఈ ఉపమానాన్ని వివరంగా చదువుదాం. పరిసయ్యునివలె ఆత్మసంబంధమైన స్పర్శ లేక స్పృహ లేనివారు "తక్కువగా ప్రేమించువారు" అని ప్రభువు బోధించారు. దీనికి భిన్నంగా, అధికంగా పాపం చేసిన స్త్రీ తన రుణం తీర్చుకోలేనని గ్రహించింది. ఈలాగున, ఆమె పాపము క్షమింపబడినప్పుడు, "ఆమె ఎక్కువగా ప్రేమించింది" (47 వ.).

పాపము నిన్ను లోబరచుకునేలా భయపెట్టిందా? నీవు చెప్పిన లేక చేసిన దేనివిషయం గురించియైనా వేదనకరమైన నిద్రలేని రాత్రి గడిపావా? నేరస్థాపన చేసే మనసాక్షిపడే బాధను నీవెప్పుడైనా ఎరిగియున్నావా? తప్పక నీవు ఎరిగే ఉంటావు. ఎందుకంటే, మన మందరం పాపులమే (రోమా 3:23), మనం పాప రుణం తీర్చలేనివారం (రోమా 6:23). పాపము మన జీవితాలను ముంచి వేసినప్పుడు, ప్రభువు లక్ష్యపెడతాడని ఆశ్చర్యంగా ఉంటుంది. మనం మన పాపాన్ని గుర్తించి ఆయన వైపు మరలినట్టయితే,[36] ఆయన మనలను క్షమించి, మనలను స్వతంత్రులనుగా చేస్తాడు (గలతీ. 5:1)!

నేను ప్రయత్నించి విఫలుడనైనప్పుడు యేసు లక్ష్యపెట్టునా?
ఏదోయొక బలమైన శోధనను ప్రతిఘటించుటకు?
గాఢమైన నా దుఃఖానికి విముక్తి నేను కనుగొనలేనప్పుడు
రాత్రియంతా నా కన్నీరు కారుతూ ఉండగా?

అవును, ఆయన లక్ష్యపెట్టును; ఆయన లక్ష్యపెట్టునని నేనెరుగుదును,
నా దుఃఖంతో ఆయన హృదయం తాకబడుతుంది;
దినాలు అలసటగా ఉన్నప్పుడు, దీర్ఘరాత్రులు ఉత్సాహం లేకున్నప్పుడు,
నా రక్షకుడు లక్ష్యపెట్టునని నేనెరుగుదును.

## ముగింపు

ప్రభువు లక్ష్యపెట్టుననే వాస్తవానికి, ఈ పాఠంలో నాలుగు ఉదాహరణలు మనకున్నాయి: మన గృహములమీదికి రోగం దాడి చేసినప్పుడు ఆయన లక్ష్యపెట్టును; మరణం మన హృదయాలను పగుల గొట్టినప్పుడు ఆయన లక్ష్యపెట్టును; సందేహము మన మనస్సులకు మబ్బు కలిగించినప్పుడు ఆయన లక్ష్యపెట్టును; పాపము మన జీవితాలను ముంచి వేసినప్పుడు, ఆయన లక్ష్యపెట్టును. పేతురు యిలా వ్రాశాడు: "దేవుడు తగిన సమయమందు మిమ్మును హెచ్చించినట్టు ఆయన బలిష్ఠమైన చేతి క్రింద దీనమనస్కులైయుండుడి. ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింతయావత్తు ఆయన మీద వేయుడి" (1 పేతురు 5:6, 7).

ఈ పాఠంలో చివరి కథను సాధారణమైన వర్తింపుగా చేస్తాను: ప్రభువు ఎంతగా లక్ష్యపెడతారో తమకొరకు ఎంత జరిగించారో గుర్తించిన వారు – ఆయనను ఎక్కువగా ప్రేమించి ఎక్కువగా అభినందిస్తారా? ప్రభువు తన దీవెనలను మనమీద కుమ్మరించారు. అయితే మనం ఆయనను అంతగా ప్రేమిస్తున్నామా? మనం ఆ ప్రేమను వ్యక్తపరచు తున్నామా?

## సూచనలు

[1]"పట్టణానికి కవాతు వస్తుంది" అని ఒకడు అన్నాడు. కాని "లేదు, క్రీస్తు మరొకసారి దర్శిస్తున్నారు" అని రెండవ వ్యక్తి అన్నాడు. [2]క్రీస్తు జీవితానికి సంబంధించి ఈ విధమైన పంథా రిచర్డ్ రోజర్స్‌తో పాటు పలువురు అనుసరించారు. ఇంతకు దీన్ని ఎవరు ఆరంభించింది నాకు తెలియదు. [3]మత్తయిలో, శతాధిపతి నేరుగా ప్రభువుతో మాట్లాడినట్టు సూచిస్తుంది. లూకాలోనైతే తన పక్షంగా మాట్లాడడానికి అధికారి మనుష్యులను పంపినట్టుంది. ప్రభువుతో మాట్లాడడానికి అయోగ్యుడనుకొంటున్న అతను యితరుల ద్వారా ఈ పని జరిగించాడు. [4]ఈ రెండు సందర్భాలలో పోలికలున్నాయి – ప్రత్యేకించి దూరం నుండి స్వస్థపరచడమనేది ఉంది. [5]శతాధిపతులపై ఎక్కువ సమాచారం కొరకు ... (కార్యగ్రంథం భాగం 2ను చూడు). [6]మొదటి శతాబ్దపు సమాజమందిరపు శిథిలాలు కపెర్నహూములో యింకను కానవచ్చు. [7]దేవునికి భయపడుచు సత్య దేవునియందు విశ్వసించినా, సున్నతి చేయించుకొనకుంటే యూదా మతంలో చేరేవీలుండదు (కార్య గ్రంథం భాగం 1ని చూడు). [8]క్రీస్తు రాజ్యంలో (తూర్పు నుండి పడమర) అనేకమంది యూదులు ప్రవేశింపకపోగా అనేక మంది అన్యజనులు ప్రవేశిస్తారని శతాధిపతి యొక్క విశ్వాసం సూచిస్తుంది (మత్తయి 8:11, 12). [9]Frank I. Graeff, "Does Jesus Care?" *Songs of Faith and Praise,* comp. and. ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [10]కొన్ని చేతి ప్రతులలో "మరో దినమున" అని ఉంది.

[11]దేశపటం చూడు. [12]"పాడె" అనే దానికి ప్రత్యేకమైన వ్యాఖ్యానం అవసరం లేదు. [13]ప్రభువు పరిచర్యలో మృతులను లేపడం యిదే తొలిసారి. ఏలీయా ఎలీషాల పరిచర్యలో ఈ పని జరిగింది (1 రాజులు 17:17–24; 2 రాజులు 4:32–37), అయితే అది చాలా కాలం క్రిందటిది. [14]రోగులను బాగుచేసిన పేతురు (అపో. 9:32–35), మృతులను కూడా లేపగలిగాడు (అపో. 9:36–43). [15]లూకా 7:17లోని "యూదయ" అనే పదం యూదుల ప్రదేశమంతా (పాలస్తీనా అంతా) అనే భావనైయుండవచ్చు. [16]దేశపటాన్ని చూడు. [17]చెరసాలలో కూడా యోహాను తన శిష్యులతో సంబంధాలు కలిగియుండడం, కైసరయలో చెరలోనున్న పౌలు కూడా కలిగియున్నాడు (అపో. 24:23). [18]గొడ్డలిని వినియోగించడం, కళ్లమును తూర్పారపోయడం అనే యోహాను ప్రవచనాలు యెరూషలేము నాశనముతో నెరవేర్చబడియుండవచ్చు. వాటి అంతిమ నెరవేర్పు తీర్పుదినమున జరుగుతుంది. [19]మత్తయి 11:12లోని ప్రభువు పలుకులు – రాజ్యం త్వరలో రావాలనే కోర్కెను సూచిస్తున్నట్టున్నాయి. దేవుని ఉద్దేశాలు ఆయన కాలమానం ప్రకారమే జరుగుతాయి. [20]"దేవుని విడనంతవరకు, ఆయన నన్ను విడవడు" అనేలాంటి సామెత.

[21]మనకు తెలిసినంతమట్టుకు ప్రభువైన యేసుకును బాప్తిస్మమిచ్చు యోహానుకును మధ్య సమాచారం యిచ్చిపుచ్చుకొనడం యిదే. తరువాత యోహాను మాటలకు యిచ్చిన ప్రత్యుత్తరం మనకు తెలియదు. ప్రభువు సహాయంతో యోహాను తన సందేహాన్ని పరీక్షించుకున్నాడని ఈ విషయపై పలు సంవత్సరాల తరువాత మత్తయి లూకాలు వ్రాసిన మాటలవలన తెలుస్తుంది. [22]Quoted from *The Living Gospels* (Wheaton, Ill.: Tyndale House, 1966) in, *The Man Jesus* (Glendale, Calif.: Regal Books, G/L Publications, 1967), 68. [23]J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 282. [24]"క్రీస్తు జీవితం భాగం 1లో" చర్చింపబడింది. [25]McGarvey and Pendleton, 283. [26]చూపించబడిన ప్రతి పట్టణం కపెర్నహూమునకు దగ్గరగా ఉన్నవే. దేశపటం చూడు. [27]కాడి మనకు పరిచయమైనదే. కోరని భారమును లేఖనాల్లో సూచించేది కాడి (యెషయా 9:4; యిర్మీయా 27:12; అపో. 15:10; గలతీ. 5:1; 1 తిమోతి 6:1). ప్రభువు యొక్క ఉదాహరణలో, విశ్వాసి క్రీస్తుతో కాడివేసికొన్నట్టే–క్రీస్తు తానే ఆ భారంలో ఎక్కువ భాగాన్ని వహిస్తుంటారు. అందుకే తన "కాడి" సుళువు, తన భారము తేలిక అని అన్నారు. [28]ఈ సంభవం ఎక్కడ జరిగిందో మనకు తెలయదు. లుకా 7:37 "ఆ ఊరిలో" అని ప్రస్తావించిందిగాని ఆ ఊరు ఏదో తెలియదు. [29]B. S. Dean, "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన" అనే రచనను చూడు. [30]ఏమి జరిగిందో వివరాలకు "ప్రేమ, కన్నీళ్లు, క్షమాపణ" ఆరంభంలో చూడు.

[31]రెండు భోజనపు విందులు సీమోను అను పేరుగల వాని యింటనే – ఒకడు పరిసయ్యుడు, మరొకడు (శుద్ధుడైన) కుష్ఠరోగి. సీమోను అనేది బహు సామాన్యమైన పేరు. క్రొత్త నిబంధనలో 9 మంది సీమోనులు ప్రస్తావించబడ్డారు. పాలస్తీనా అంతటిలో వేలమంది ఉండవచ్చు. ప్రతి చోటను ప్రభువు అత్తరుతో అభిషేకింపబడ్డారు – అయితే వ్యత్యాసమైన ఫలితాలతో. [32]ఈ సంభవం జరిగిన కొద్ది సేపటికి మగ్దలేనే మరియ ప్రస్తావించబడింది (లూకా 8:2). ఈ మరియకు దయ్యము పట్టినదనే మాటకూడా నిజమే (లూకా 8:2). పాపానికి దయ్యంపట్టడానికి ఏ సంబంధం లేదని మెగ్గార్వే అంటాడు. నిందగా యిది ఎన్నడు చూడబడలేదు, కేవలం ఒక దురదృష్టంగానే అది చూడబడింది (McGarvey and

Pendleton, 291). [33]వీలగు కారణాల చర్చకు ఈ పాఠం వెంట ప్రసంగాన్ని చూడు. [34]కొన్ని చేతి ప్రతులలో “ఆ ప్రవక్త” అని ఉంది. ఆ ప్రవక్త అంటే మెస్సీయా (ద్వితీయో. 18:15). [35]లేఖనంలో చిన్న కథను ఉపమాన మనలేదు. అయితే అది అలాగే ఆలోచింపబడింది. [36]ప్రభువు దగ్గరకు వచ్చునట్లు నీ శ్రోతలను బట్టి సంక్షిప్త వర్ణన తయారుచేయి. వారు క్రైస్తవులు కానియెడల అపొ. 2:36–38ని చెప్పు. వారు క్రైస్తవులయితే మారుమనస్సు పొంది, పాపములను ఒప్పుకొనునట్టు ప్రోత్సహించు (1 యోహాను 1:9; యాకోబు 5:16; అపొ. 8:22). [37]Ken Miller, *Jesus Christ, the Savior of All Men* (Lubbock, Tex.: Sunset International Bible Institute, 1984), 26.